**ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ లిమిటెడ్**

**(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థ)**



# ‘గరుడ’ అంత్యక్రియల సహాయపథకం

# Garuda Scheme for Funeral Expenses (GS-FE)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ (ABC) ఆంధ్రప్రదేశ్ లోని పేద బ్రాహ్మణుల కోసం 2018-19 ఆర్థిక సంవత్సరానికి “గరుడ అంత్యక్రియల సహాయ పథకం” (GS-FE) ను ప్రవేశపెడుతున్నది. ఈ పథకం క్రింద మరణించిన బ్రాహ్మణుని అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం నిర్దిష్ట ప్రక్రియ ననుసరించి రూ.10,000/- (పదివేల రూపాయలు మాత్రమే) ఆర్థిక సహాయం అందజేయ బడుతుంది.

**ఆశయం**

తమ కుటుంబంలో మరణించిన ఒక బ్రాహ్మణుని అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందించటం.

**పరిధి**

మరణించిన బ్రాహ్మణుని అంత్యక్రియల ఖర్చుల కోసం ఆంధ్రప్రదేశ్ లోని మొత్తం 13 జిల్లాలలోని పేద బ్రాహ్మణులకు ఈ పథకం వర్తిస్తుంది.

**అర్హత**

- మృతుని సన్నిహిత బంధువు ఎవరైనా (జీవిత భాగస్వామి / కుమారుడు / కుమార్తె / తల్లి లేదా తండ్రి / సోదరుడు / మనుమడు) వ్యక్తి మరణించిన 45 రోజులలోపు అవసరమైన పత్రాలతో ఈ పథకం క్రింద దరఖాస్తు చేసుకోవచ్చు.
- దరఖాస్తుదారుడు (అతడు/ ఆమె) తాను మరణించిన వ్యక్తికి చట్టబద్ధమైన వారసులమని స్వీయ ధృవీకరణ సమర్పించాలి.
- దరఖాస్తుదారులు బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారై వుండి, ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.
- దరఖాస్తుదారుని వార్షిక ఆదాయం రూ.75,000 (రూ. డెబ్బై ఐదు వేలు) కు మించి వుండరాదు.
- ఇదే ప్రయోజనం కోసం మరియే ఇతర ప్రభుత్వ పథకం క్రిందగాని అతడు / ఆమె ఎలాంటి సొమ్ము తీసుకుని వుండరాదు.

**దరఖాస్తు ప్రక్రియ**

- మరణించిన బ్రాహ్మణుని సన్నిహిత బంధువు (జీవిత భాగస్వామి / కుమారుడు / కుమార్తె / తల్లి లేదా తండ్రి / సోదరుడు / మనుమడు) ఎవరైనా నిర్ణీత నమూనాలో దరఖాస్తును ఆన్ లైన్ లో పూరించి సమర్పించాలి. (www.andhrabrahmin.ap.gov.in)
- దరఖాస్తుదారులు ఈక్రింది డాక్యుమెంట్ల స్కాన్ చేసిన ప్రతులను (ఒక్కొక్కటి గరిష్ఠంగా 250 kb సైజులో pdf లో) అప్ లోడ్ చేయాలి :
    - మృతుని మరియు దరఖాస్తుదారుని ఆధార్ కార్డులు
    - అర్హత గల ప్రభుత్వ అధికారి (ఎం.ఆర్.ఓ/ రెవెన్యూ ఇన్ స్పెక్టరు) జారీ చేసిన కులధృవీకరణ పత్రం
    - అర్హత గల ప్రభుత్వ అధికారి (ఎం.ఆర్.ఓ/ రెవెన్యూ ఇన్ స్పెక్టరు) జారీ చేసిన దరఖాస్తుదారుని ఆదాయ ధృవీకరణ పత్రం
    - ఆంధ్రాబ్యాంకు లేదా స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా లోని పొదుపు ఖాతా పాస్ పుస్తకం (దరఖాస్తుదారుని పేరు మీదనే ఖాతా వుండటం తప్పనిసరి)
    - దరఖాస్తుదారుని పాస్ పోర్టు సైజు ఫోటోగ్రాఫ్ (50 kb లోపు jpeg ఫార్మాట్ లో)
    - మరణించిన బ్రాహ్మణునితో తన బాంధవ్యానికి ఋజువు (చట్టబద్ధమైన వారసులమని స్వీయ ధృవీకరణ)
    - మరణించిన బ్రాహ్మణుని మరణ ధృవీకరణ పత్రం.